# పండుగ



"ఏమండీ... పండగ దగ్గర పడుతోంది... అమ్మాయి, అల్లుణ్ణి నాలుగు రోజులు ముందుగానే రమ్మని ఉత్తరం రాయండి. ఆ చేత్తోనే మన అబ్బాయిని కూడా కోడలు, పిల్లలతో రమ్మనండి" అన్నది కమలమ్మ భర్త కాంతయ్యతో.

"నీకంటే ముందే ఆ ఆలోచన వొచ్చిందోయ్. ఈ పాటికి వాళ్ళకు ఉత్తరాలు అందే ఉంటాయి" అన్నాడాయన.

"పోనీలెండి... నాకు చెప్పకపోయినా మంచిపని చేసారంటూ" భర్తను మెచ్చుకుంది.

ఉత్తరాలు అందుకున్న కూతురు, అల్లుడూ ముందుగానే వచ్చేసారు. వాళ్ళొచ్చిన కొద్ది సేపటికే కొడుకు కుటుంబం కూడా వచ్చేసింది. కుశల ప్రశ్నలు, పలకరింపులు పూర్తయ్యాయి.

కమలమ్మకు కూతురి సంతానం, కొడుకు సంతానం చూసుకోటానికే సమయం సరిపోవడం లేదు. వాళ్ళు కూడా అమ్మమ్మ, నాయనమ్మ అంటూ ఆవిడ వెనకాలే తిరుగుతున్నారు. అందరికీ ఒకే కంచంలో అన్నం కలిపి, ఆవిడ ముద్దలు పెడుతూంటే వాళ్ళు కబుర్లు చెప్పుకుంటూ తింటున్నారు. అది చూస్తున్న ఆవిడ ఆనందానికి అంతు లేదు. భార్య ఆనందంలో కాంతయ్యా కూడా పాలు పంచుకుంటున్నాడు.

వదినా మరదళ్ళయితే ఇంటి పనంతా చక్కబెట్టేస్తున్నారు. ఎలాగయినా ఈ కాలం పిల్లలు కాదు అని ఆవిడ సంబరపడిపోయింది. కోడలు కూడా తమలో కలిసిపోవడం ఆవిడకు తృప్తినిస్తోంది.

"ఏమండీ... చూసారా! ఇల్లెంత కళకళలాడుతోందో. అందరూ ఒకచోట కలవటమే పండుగ" అన్నది ఆ ఆనందంలో భర్తతో.

పండగ వెళ్ళిన తర్వాత ఒకళ్ల తర్వాత ఒకళ్ళు వెళ్ళిపోవడంతో ఇల్లంతా బోసిపోయినట్టయింది. మళ్ళీ పండగ ఎప్పుడొస్తుందా అని ఎదురుచూడడం ఆవిడ వంతయింది.

అడపా దడపా కూతురు కుటుంబం, కొడుకు కుటుంబం రావడం జరుగుతోంది. వాళ్ళు వచ్చినప్పుడల్లా ఆవిడకు పండగే.

కానీ కాలం ఎప్పుడూ ఒకే రీతిగా ఉండదు కదా...!

"ఏమండీ... పండగ దగ్గరకొస్తోంది. మన వాళ్ళని రమ్మని ఫోన్ చేయండి" అన్నది భర్తతో ఆనవాయితీగా.

"ఫోన్ చేసాను. వాళ్ళు పండగ రోజుకి వస్తామన్నారు" అన్నాడాయన.

"అదేమిటీ... ముందుగా రావడం లేదా?" అన్నది కమలమ్మ.

"అమ్మాయేమో అల్లుడుగారు ఏదో క్యాంపులో ఉన్నారు. ఆయన వస్తే వస్తాం అంది. అబ్బాయేమో పిల్లలకి పరీక్షలు, ముందుగా రావడం కుదరదు అన్నాడు".

అంతేలే... పిల్లలు పెద్ద చదువుల్లోకి వస్తున్నారు కదా! అని సరిపెట్టుకుంది.

పండగ రోజు రానే వచ్చింది. కూతురు కుటుంబం వచ్చింది. కొడుకు కుటుంబం రాలేదు.

కొడుకు, కోడలు రాని వెలితి కనిపిస్తూనే ఉన్నా తన అసంతృప్తి బయటపడకుండా కూతురు, పిల్లలతో కాలక్షేపం చేస్తోంది ఆవిడ.

**బోడపాటి రమేష్**

అయితే...

ఇదివరకు రోజుల్లో కూతురు, కోడలూ ఒకేసారి రావడంతో తను కూతురుతో కబుర్లు చెప్పుకుంటూ ఉన్నప్పటికీ కోడలు అన్ని పనులూ చక్కబెడుతూండడంతో ఆవిడకు తెరిపిగా ఉండేది.

ఇప్పుడేమో కోడలు రాలేదు. కూతురు కూడా పుట్టింట్లో విశ్రాంతి తీసుకోటానికొచ్చినట్లుగా ప్రవర్తిస్తూండడంతో అన్ని పనులూ తనే చేయవలసి రావడంతో ఆవిడకు అలసటగా అనిపిస్తోంది.

"అదేమిటమ్మా అన్నయ్యా వాళ్ళు రాలేదా" అన్న కూతురికి

"పిల్లలకి పరీక్షలటమ్మా" అని సమాధానం చెప్పింది.

"మన పిల్లలకేనా పరీక్షలు లేనిది? నేను చెప్పినా వినకుండా బయలుదేరావు" అన్నాడు అల్లుడు.

దానితో ఆవిడ చిన్నబుచ్చుకుంది. ఒకపక్క కొడుకు, కోడలు రాని వెలితి అయినా కూతురు కుటుంబం రావడంతో సర్దిచెప్పుకుని "పోనీలే మీరయినా వచ్చారు" అంటూ మనస్ఫూర్తిగా మెచ్చుకుంది.

"అమ్మా... పండక్కి ఏం చేసుకుందామే" – అన్న కూతురికి ఆవిడ చెప్పిన వంటకాలు నచ్చక వీటో చేసింది.

"ఆయన అవన్నీ తినరమ్మా" అంది కూడా.

చివరికి భర్తకి ఇష్టమైన వంటకాల వివరాలు చెప్పింది కానీ అవి తయారుచేయడంలో తల్లికి ఇసుమంత కూడా సాయం చేయలేదు. అది చాలదన్నట్టు "అమ్మా ఆయనకు అవి నచ్చవు, ఇవి బాగుండవంటారు" అంటూ తల్లికి పనిభారం ఎక్కువ చేసింది.

ఆ చిరాకులో "ఏమిటే... ఇవన్నీ కొత్తగా ఎక్కడ నేర్చుకున్నావు?" అంటూ కసురుకుంది కూడా. తర్వాత 'అయ్యో పాపం అనవసరంగా నోరు చేసుకున్నాను' అని బాధపడింది.

ఇంకొక పండగకి కొడుకు కుటుంబం వచ్చింది.

"పోనీలే నాయనా. ఈ పండక్కయినా వచ్చావు" అంటూ కొడుకుని మెచ్చుకుంది కమలమ్మ.

"ప్రతి పండక్కీ రావడం ఎట్లాగమ్మా" అన్నాడు కొడుకు వస్తూనే.

తల్లి మనసు చివుక్కుమంది.

"అదేమిట్రా అట్లా అంటావు. పెద్దవాళ్ళం ఉన్నంతవరకే ఈ రాకపోకలు" అంటూ కొడుక్కి సర్ది చెప్పింది.

మనవడు, మనవరాలు వచ్చినా ఆవిడ దగ్గరకు రాలేదు. ఉన్నన్ని రోజులూ టి.వి. చూస్తూ గడుపుతున్నారు. ఏం చదువుతున్నారు అన్న తన ప్రశ్నకు వాళ్ల దగ్గర నుంచి సమాధానమే

---

"ఏరా ఈరోజు పరీక్ష ఎలా వ్రాసావ్? అన్ని ప్రశ్నలకూ సమాధానం వ్రాసావా?" తండ్రి ప్రశ్నించాడు.

"లేదు... ఆఖరి ప్రశ్నకు మాత్రం వ్రాయలేదు."

"ఏం... ఎందుకని? టైమ్ సరిపోలేదా?"

"కాదు... నా ముందు కూర్చున్న రవిగాడు పేపరు ఇచ్చేసి, బయటికెళ్లి పోయాడు..." చెప్పేసి, నాలిక్కరుచుకున్నాడు కుమారరత్నం.




లేదు. అంటీ ముట్టనట్టుగా ఉన్నారు.

కోడల్లో కూడా మార్పు వచ్చింది. ఇది వరకు అయితే తనను ఏ పనీ చేయనివ్వకుండా ఉన్నన్ని రోజులూ కలివిడిగా తిరుగుతూ అన్ని పనులూ కల్పించుకుని చేసేది. కానీ ఇప్పుడు తను కూడా పిల్లలతో పాటు టీ.వీ. చూడడం, వాళ్ళతో కాలక్షేపం చేయడంతోనే సరిపోయింది.

కోడలు తీరు చూసిన కమలమ్మకు అసహనం ఎక్కువయింది. ఫలహారాలు, భోజనాలూ కూడా వాళ్ళున్న చోటికే తీసుకెళ్ళి అందించాల్సిన పరిస్థితి వచ్చింది. సహజంగానే ఆవిడకు చిరాకు అనిపించింది. ఇవన్నీ చూస్తున్న కొడుకు భార్యని అదిలించే ప్రయత్నం చేయకపోవడం ఆవిడను నిస్పృహకు గురి చేసింది.

'ఉత్త వాజమ్మ' అంటూ కొడుక్కి బిరుదిచ్చేసింది... అక్కసుగా.

మళ్ళీ పండగ రోజులు దగ్గర పడ్డాయి.

"ఈసారి పండక్కి పిలుద్దామా" అన్నాడు కాంతయ్య భార్యతో.

కమలమ్మ నుంచి సమాధానం లేదు.

"ఏమయింది? ప్రతిసారీ పండక్కి పిలవమని నువ్వే తొందర చేస్తావు కదా...?" అన్నాడాయన.

"ప్రతి పండక్కీ రావడానికి వాళ్ళకి కుదరద్దూ..." అన్నదావిడ భర్తకు సర్దిచెపుతూ.

అవునన్నట్టుగా ఆయన ఊరుకున్నాడు.

కానీ...

కమలమ్మకు తను పండగ రోజుల్లో పడే శ్రమ గుర్తుకొచ్చింది.

'ఇదివరకు రోజుల్లో అందరూ కలిస్తే పండగ. కానీ ఇప్పుడు ఎవరూ రాకుండా ఉంటేనే పండగ' అనుకుంది.

అయితే ఈ మాటలు ఎవరితోనూ అనదు. 'ఎంతయినా తల్లి కదా'!

మూసిన కన్ను తెరవని భార్యని చూస్తే గుండె చెరువైపోతున్నది రంగయ్యకు. చెట్టంత కొడుకు యాక్సిడెంటుకు గురై చనిపోవడం కళ్ళారాచూసిన లక్ష్మమ్మ మొదలునరికిన చెట్టులా కూలిపోయింది.

ఆనాటి నుంచి చనిపోయిన కొడుకుని తలచుకొని అహర్నిశలూ ఏడుస్తూ... పిచ్చిదానిలా మారిపోయింది. చిక్కిశల్యమైపోయి మంచానికి బల్లిలా అంటుకుపోయిన భార్యని ఆ స్థితిలో చూసి తట్టుకోలేకపోతున్నాడు రంగయ్య.

దిగులుగా భార్య మంచం దగ్గర కూర్చుని "లచ్చుమ్మా! ఒక్కసారి నాకాసి చూడే... నన్నన్యాయం సేసి ఎల్లిపోకే... సెట్టంత కొడుకు సూస్తండగానే చెయ్యి జారిపోనాడు... నువ్వుకూడా ఆడితోపాటే ఎల్లిపోతే నేనెలాగ బతకాలే? లచ్చమ్మా, లెగే... లేసి ఈ జావ కాసింత తాగే!" అన్నాడు బ్రతిమాలుతున్నట్లుగా.

"నాకే జావా వద్దయ్యా... నా కిష్టప్ప లేని బతుకు నాకొద్దయ్యా..." అని అలుపు తీర్చుకునేందుకు కొంతసేపు ఆగి "మావా, ఒకసారి యాసుబాబుగార్ని రమ్మని సెప్పవా, సూడాలని ఉంది... ఆ బాబుని సూస్తే మన కిష్టప్పని చూసినట్లుంటాది నాకు... ఈ ఒక్క కోరికా తీరుసు మావా, నిన్నింకేటీ అడగను" అంది లక్ష్మమ్మ

